తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
31 జూలై 2025
పేజీలు : 08




# ఏసీపీ ఎటమటం

## జీహెచ్ఎంసీ ఉన్నతాధికారుల ప్రశ్నలకు అగమాగం

- 'అక్రమాలపై' సమాధానమివ్వాలని కమిషనర్, సీసీపీ ఆదేశాలు
- నెలరోజులైనా ఇవ్వండని వేడుకున్న ఇంజా శ్రీనివాస్
- సర్కిల్-18లో 10 నెలల్లోనే కుప్పలు తెప్పలుగా ఫిర్యాదులు

*సీఎం నివాసానికి సమీప ప్రాంతంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అక్రమ కట్టడాల బాగోతాలను అధికారుల దృష్టికి తీసుకొచ్చిన 'జనంసాక్షి' కథనాలపై జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. సర్కిల్ 18 పరిధిలో పదుల సంఖ్యల్లో కొనసాగుతున్న నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అధికారులే వత్తాసు పలకడం వెలుగులోకి రావడం సంచలనం రేపిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఏసీపీ ఇంజా శ్రీనివాస్, గతంలో సెక్షన్ ఆఫీసర్ గా ఉన్న మరో అధికారి అక్రమ కట్టడాలకు సలహాదారులుగా మారి కోట్ల రూపాయలు కొల్లగొట్టారనే ఆరోపణలూ వెల్లువెత్తాయి.*

**ఖైరతాబాద్, జూలై 30 (జనంసాక్షి) :**
గ్రేటర్ హైదరాబాద్ మహానగరంలో జిహెచ్ఎంసి ఖైరతాబాద్, జోన్‌లో ఆరు సర్కిళ్లు ఉండగా.. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఉండే జూబ్లీహిల్స్ సర్కిల్ -18 పరిధిలో వందల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఉదాహరణలతో సహా అధికారుల దృష్టికి వెళ్లింది. ఈ అక్రమ కట్టడాలను సర్కిల్ -18 ఏసిపి ఇంజా శ్రీనివాస్ ప్రోత్సహిస్తూ.. సర్కారు ఆదాయానికి భారీగా గండి కొట్టారని తెలుస్తోంది. దీంతో ఖైరతాబాద్ జోనల్ సీపీ సాంబయ్య.. ఏసీపీ ఇంజా శ్రీనివాస్ ను వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అయినప్పటికీ ఎలాంటి సమాధానం చెప్పకుండా నిర్లక్ష్య ధోరణితో ఏసీపీ దాటవేశాడు. తర్వాత రెండు రిమైండర్లు జారీ చేసినా సదరు ఏసీపీ నుంచి ఎలాంటి స్పందనా లేదు. ఈ క్రమంలో జనంసాక్షి పత్రికలో వరుస కథనాలు రావడం, ఇవన్నీ జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వి కర్ణన్, సీసీపీ కె శ్రీనివాస్ వద్దకు చేరడంతో వారు ఇటీవలే తీవ్రంగా స్పందించారు. ఈ అక్రమ వ్యవహారాలపై తక్షణమే వివరణ ఇవ్వాలని ఖైరతాబాద్, జోనల్ సీపీకి ఆదేశాలు జారీ చేశారు. గత నాలుగు రోజుల క్రితం సీసీపీ వద్దకు సర్కిల్ 18 టౌన్‌ప్లానింగ్ ఏసీపీ ఇంజా శ్రీనివాస్, ఇతర అధికారులంతా కలిసి వెళ్లగా సీసీపీ గట్టి వార్నింగ్ ఇచ్చినట్టు సమాచారం. 15 రోజుల్లోగా ఎట్టి పరిస్థితుల్లోనూ ఏటీఆర్ ఇవ్వాలని ఏసీపీని వారించినట్టు తెలిసింది. లేదంటే సస్పెండ్ ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. ఐతే.. తనకు 15 రోజులు సరిపోదని, కనీసం నెల రోజుల సమయం ఇవ్వాలని ఏసీపీ మొరపెట్టుకున్నట్టు తెలిసింది. ఇప్పటికే అక్రమ కట్టడాల యాజమానుల వద్ద పెద్దఎత్తున ముడుపులు అందుకోవడంతో ఏం చేయాలో పాలుపోక ఏసీపీ తలపట్టుకుంటున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. తన తప్పులు ఒప్పుకుని అక్రమ కట్టడాలను సీజ్ చేస్తారా..? లేక కూల్చేస్తారా..? ఏసీపీ ఏ విధంగా సరిదిద్దుకుంటాడో చూడాలి మరి..!



# హాకీ అకాడమీ ఏర్పాటుతో జిల్లాలో హాకీ క్రీడ మరింత అభివృద్ధి

- కొండా విజయ్ కుమార్

**శేరిలింగంపల్లి, జూలై 30 (జనంసాక్షి) :** తెలంగాణ హాకీ అకాడమీ ని రంగారెడ్డి జిల్లాకు కేటాయించడం ఎంతో గర్వకారణమని, తద్వారా హాకీ క్రీడ మరింత విస్తరించి అభివృద్ధిని సాధిస్తుందని రంగారెడ్డి జిల్లా హాకీ విభాగం అధ్యక్షులు కొండ విజయకుమార్ పేర్కొన్నారు. హాకీ అకాడమీ ని రంగారెడ్డి జిల్లాకు కేటాయించడం పట్ల హాకీ అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ శివసేనారెడ్డిని బుధవారం కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇందులో భాగంగా కొండా విజయ్, జిల్లా ప్రతినిధులు కలసి హాకీ స్టిక్ అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. హాకీ జిల్లా అకాడమీని గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేయడంతో జిల్లాలో హాకీ మరింత పటిష్టం కానుందని, హాకీ క్రీడా జిల్లా మారుమూల ప్రాంతాలకు సైతం విస్తరించి మెరుగైన క్రీడాకారులను అభివృద్ధి చేసుకోవడానికి ఇది ఒక గొప్ప సువర్ణ అవకాశంగా ఆయన అభివర్ణించారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం క్రీడల అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. హాకీ అకాడమీకి ఇప్పటివరకు 24 మంది బాయ్స్, 24 మంది గర్ల్స్‌ని ఎంపిక చేసినట్లు శివసేన రెడ్డి తెలిపారు. హాకీ క్రీడ అభివృద్ధికి మరింత కృషి



చేయాలని, హాకీ టోర్నమెంట్ నిర్వహణకు సహకరించాలని ఈ సందర్భంగా కొండా విజయ్ కోరారు. ఈ కార్యక్రమలో హాకీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కె. భాస్కర్‌రెడ్డి, ట్రెజరర్ పాండు రంగా రెడ్డి పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్, బిజెపి నాయకులు

- బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి
- ఎమ్మెల్యే, మాజి మంత్రి సబితాఇంద్రా రెడ్డి

**చేవెళ్ల, జులై 30 (జనంసాక్షి)** బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కార్యకర్తలు, నాయకులు సైనికుల పని చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ బిజెపి నాయకులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంగ శ్రీధర్ రెడ్డి, నాయకులు గోనె కరుణాకర్ రెడ్డి, శేరి రాజు ఆధ్వర్యంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆమె పార్టీలో చేరిన వారికి గులాబీ జెండాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ...పార్టీ పటిష్టతకు నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలని మోసం చేసిందన్నారు. ఆరు గ్యారెంటీల సంగతి పక్కన పెడితే ప్రజా ధనాన్ని వృధా చేస్తూ, కనీస ప్రజా సమస్యలని



పట్టించుకునే స్థితిలో లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల ఎంతో మంది నష్టపోయారన్నారు.తెలంగాణ తిరిగి అన్ని రంగాల్లో అభివృద్ధి, పథంలో ముందుండాలంటే అది కేవలం బీఆర్ఏస్ పార్టీ, కెసిఆర్ తోనే సాధ్యం అన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శశిపాల్, బీఆర్ఎస్ నాయకులు షేక్‌ఆరిఫ్‌మియా, గోనె మాధవరెడ్డి పాల్గొన్నారు.

# స్థానిక సమరంలో బిజెపి జెండా రెపరెపలాడాలి



**మర్పల్లి జూలై 30 (జనంసాక్షి):** త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో బిజెపి జెండా రెపరెపలాడాలని భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొప్పుల రాజశేఖర్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నవీన్, దిశా కమిటీ సభ్యులు వడ్ల నందు అన్నారు. మర్పల్లి మండల బిజెపి అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మర్పల్లి మండల పరిధిలోని పట్లూర్ పరిధిలోని ఒక గార్డెన్ లో స్థానిక ఎన్నికల సన్న హక కార్యక్రమాన్ని జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధాని మోడీ ప్రభుత్వం పట్ల ప్రజలంతా విశ్వాసంతో ఉన్నారని అందుకే జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుతుందని వాంన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అడ్డగోలు హామీలు ఇచ్చి తీరా అధికారం చేపట్టాక ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు 6 వేలు, వితంతువులకు వృద్ధులకు ఒంటరి మహిళలకు 4 వేల రూపాయలను ఇస్తామని చెప్పి వారిని కూడా మోసం చేస్తుందని అన్నారు. బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ కామారెడ్డి లో బీసీలకు ఇచ్చిన హామీ ప్రకారం నలభై రెండు శాతం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి మండలానికి సంబంధించిన బీసీలు అధికంగా తరలిరావాలని పిలిపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శివరాజ్, మండల ఎన్నికల ఇంచార్జీ యాదవ రెడ్డి, బాలారం గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీమంత్ కుమార్, నాగన్న, అన్నపూర్ణ, మహేశ్వరి, జంగం జైపాల్, మహేష్, సంగమేశ్వర్, అమర్ నాథ్, గోవర్ధన్ రెడ్డి, గణేష్, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ధూమపానం ఆరోగ్యానికి హానికరం క్యాన్సర్ వచ్చే ప్రమాదం

- ఏర్పుమళ్ళ యుపిఎస్ పాఠశాల హెచ్ఎం వెంకట్ రెడ్డి



**బొంరాస్ పేట,జూలై 30(జనంసాక్షి):** మండల పరిధిలోని ఏర్పుమళ్ళ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ధూమపానం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరెడ్డి మాట్లాడుతూ ధూమపానం ఆరోగ్యానికి చాలా హానికరమని ఇది అనేక రకాల క్యాన్సర్లు గుండె జబ్బులు ఊపిరితిత్తుల వ్యాధుల వంటి సమస్యలకు దారితీస్తాయన్నారు.ధూమపానం వల్ల దంత సమస్యలు కంటి సమస్యలతో పాటు ఎముకలు బలహీన పడతాయన్నారు. ధూమపానం మానేయడం ద్వారా ఈ ప్రమాదాలను నివారించ వచ్చన్నారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ రాథోడ్, ఉపాధ్యాయులు జ్యోతి,ప్రశాంత్,అంగన్వాడి టీచర్లు ఉన్నారు.

## ఇంకెప్పుడు ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు

- హడావిడి చేశారు ఆదా మరిచారు



**కొందుర్గు (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు ఇంకా ప్రారంభం కాలేదని బీజేపీ నాయకులు అన్నారు. బుధవారం స్కూల్ ప్రాంగణా న్ని నాయకులు పరిశీలించారు. ప్రభుత్వ ఆలోచనలు, ఆశయాలు ఆకాశాన్ని తాకుతుంటే ఆచరణ పాతాళంలోకి వెళ్లిందని విమర్శిం చారు. సుమారు ఏడాది కాలం పూర్తికావొస్తున్న పనుల్లో ఎలాంటి పురోగతి లేదన్నారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు పాల్గొన్నారు.

## లింగాపూర్ తండాలో ఘనంగా బంజారా భవాని వేడుకలు



**శామీర్ పేట్ (జనంసాక్షి):** లింగాపూర్ తండా గ్రామంలో బంజా రా ఆరాధ్య దైవం శ్రీ శిథిలా భవాని వేడుకలను ఘనంగా జరిగింది. శ్రీ శిథిలా భవానికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకో వడం జరిగింది ఈ శీతల భవాని పండుగ నుంచి తొమ్మిది రోజు లపాటు నవధాన్యాలతో కూడిన బతుకమ్మను ఏర్పాటు చేసి బం జారా బతుక మ్మను తొమ్మిది రోజుల నాడు నిమర్జనం చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఇట్టి పండుగకు ప్రభుత్వం కూడా ఈ యొక్క గిరిజన పండుగను ప్రోత్సహించి సహకరించి తమ వంతు సహాయం చేయ గలు గుతా రని ప్రతి ఒక్క బంజారా సోదరీ సోదరీ మణులు నాయకులు గ్రామ ప్రజలు యువకులు కోరడం జరు గుతుందన్నారు.

## యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా కృష్ణం రాజు



**కొడంగల్, జూలై 30 (జనంసాక్షి):** కొడంగల్ యూత్ కాంగ్రెస్ నేత ఎం.కృష్ణం రాజు యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా నియమితు లయ్యారు.ఈ మేరకు ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసి.వేణు గోపాల్ గారు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్బంగా కృష్ణం రాజు మాట్లాడుతూ దళిత వర్గానికి చెందిన తనకు యూత్ కాంగ్రెస్ లో జాతీయ కార్యదర్శిగా అవకాశం కల్పించడంతో ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసి. వేణుగోపాల్ గారికి, ఏఐసీసి అధ్యక్షులు మల్లి కార్జున్ ఖర్గ్ గారికి, కాంగ్రెస్ అగ్ర నేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాం ధీకి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,కాంగ్రెస్ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్ కు ధన్యవాదాలు తెలిపారు.

## రైతన్నకు యూరియా కష్టాలు



**మర్పల్లి జూలై 30 (జనంసాక్షి):** విత్తనం వేసినప్పటి నుండి రైతన్నకు అన్నీ కష్టాలే.. జూన్ మాసంలో వర్షాలు లేక తీరావర్షాలు పడ్డాక మార్కెట్లో యూరియా కొరత ఏర్పడింది. మర్పల్లి మండలంలో రైతులకు సరిపడా యూరియా దొరకక ఇబ్బంది పడుతున్నారు. మండల కేంద్రంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో విక్రయిస్తున్న యూరియా రెండు నుంచి ఐదు బస్తాలు మాత్రమే ఇస్తున్నారు. మండల కేంద్రంలోని మనో గ్రోమోర్‌లో మాత్రం ఆధార్ కార్డు, పట్టే దార పాసు బుక్కు జిరాక్స్ ఇస్తే పాస్ పుస్తకానికి రెండు బస్తాలే ఇస్తున్నారు . వారిచ్చే యూరియా ఏం మాత్రం సరిపోవడంలేదని రైతులు అంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి మార్కెట్లో సరిపడా యూరియా అందుబాటులో ఉంచి అధికధరలకు విక్రయిం చకుండా చూసి రైతులకు ఇబ్బంది కాకుండా చూడాలని కోరుతున్నారు.

## నూతన చైర్మన్ ను కలిసిన మోత్కూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

- కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కొత్తపేట ఆనంద్



**దోమ జులై 30 (జనంసాక్షి):** ఈ పరిగి పట్టణంలోని ప్రజాభవన్ లో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ కమిటీ పరిగి చైర్మన్ గా కక్కులూరి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి అభినందిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కొత్తపేట రామకృష్ణ దనేశ్వర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కొత్తపేట ఆనంద్, యువజన నాయకులు బోయిని కిరణ్, మొగులయ్య, పాల్గొన్నారు.

### రామాంతపూర్ శ్రీరామణపురం స్టమ్ వాటర్

# డ్రైనేజీ నిర్మాణానికి రూ.98లక్షల నిధులు మంజూరు

- కాలనీ ప్రతినిధులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ జూలై 30 (జనంసాక్షి):** రామంతాపూర్ శ్రీరమణపురంలో హెచ్ పి గోడౌన్ నుండి ఇరిగేషన్ నాలా వరకు స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణానికి రూ 98 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఇప్పటికే ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు మంజూరు చేయించి నట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తున్నట్టుగా చెప్పారు. అందులో భాగంగానే రామంతాపూర్ శ్రీరామణ పురంలోని స్టమ్ వాటర్ డ్రైనేజీ కు సైతం నిధుల కేటాయింపు జరిగింది అన్నారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు రజిత పరమేశ్వర్ రెడ్డి ,పర మేశ్వర్ రెడ్డి నిధుల మంజూరుకు సంబంధించిన



ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. ఇదే తరహాలో ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో అభి వృద్ధి పనులను చేపట్టినట్టుగా తెలిపారు. కార్యక్ర మంలో శ్రీరామణపురం కాలనీ వాసులు పి రాగవేందర్ ,లుకాస్,సత్తి రెడ్డి,పోలిశెట్టి సుధాకర్,జి పాండు, బొల్లి రాజు,సాయిబాబా,పూస శ్రీనివాస్, పాఠక్,బి ఆనంద్ కుమార్,టి నవీన్ కుమార్,పి సుధాకర్, కిషోర్,ఎస్ సంతోష్ డేవిడ్ పాల్గొన్నారు.

# మహోన్నత హిమగిరి శిఖరం సి నారాయణ రెడ్డి

- కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.సురేష్ బాబు





**హయత్ నగర్, జులై 30 (జనంసాక్షి):** హయత్‌నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో సాహితీ మూర్తి, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, మానవతావాది డాక్టర్ సింగిరెడ్డి నారాయణరెడ్డి 94వ జయంతి కార్యక్ర మమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. సురేష్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ "సమకాలీన కవులను ప్రభావితం చేస్తూ, హనుమాజీపేట నుంచి ఆంధ్ర సారస్వత పరిషత్తు దాకా ఎదిగిన నారాయణరెడ్డి వ్యక్తిత్వం మహోన్నత హిమగిరి శిఖరం" అని కొనియాడారు. ఆయన లోని నిరంతర పఠనాభిలాషను విద్యార్థులు కూడా నేర్చుకుని భవిష్యత్తులో ఎన్నో విజయాలను అందుకోవాలని వారు ఆశించారు. కళాశాల తెలుగు విభాగం అధ్య క్షులు డాక్టర్ బి.నరసింహ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో నారాయ ణరెడ్డి స్థానాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.ఇందిర, తెలుగు విభాగం అధ్యాపకులు డాక్టర్ జి.వెంకటలక్ష్మి, డాక్టర్ గంజి శశిధర్, ఏ.మల్లేశం, ఏ.యాదయ్య, అర్థశాస్త్ర అధ్యా పకులు డి.రమాదేవి, కళాశాల లైబ్రేరియన్ ఏ.దుర్గాప్రసాద్, విద్యార్థులు, పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సమాజాభివృద్ధి కోసం

## భూమిని కేటాయించండి



**మల్కాజిగిరి, జూలై 30(జనంసాక్షి):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో బ్రాహ్మణ సమాజాభివృద్ధి కోసం భూమిని కేటాయించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాజిగిరి నియోజకవర్గానికి చెందిన బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు, మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ , మేజిస్ట్రేట్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, బ్రాహ్మణ సమాజ అభివృద్ధి కోసం ప్రత్యేక భూమిని కేటాయించాలని మరియు ఆ భూ మిని వివిధ శుభకార్యక్రమాలకు పూజలు, సామూహిక కార్యాక్రమాలకు వినియోగిం చుకు నేందుకు అనుమతించాలని పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలోనంద ప్రసాద్, రుద్రవీణ బాల సుబ్రహ్మణ్యం, ప్రియతమ రామ కృష్ణ , త్రిశక్తి సూర్య కుమారి, శైలజ పాల్గొన్నారు.

## కలగొట్ల వెన్నెల ప్రతిభకు అభినందనలు

- జాతీయ బ్యాట్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్



**మల్కాజిగిరి ,జూలై 30 (జనంసాక్షి):** హైదరాబాద్‌కు చెందిన కలగొట్ల వెన్నెల మరోసారి భారత ఖ్యాతిని అంతర్జాతీయ వేదికపై నిలిపింది. బ్యా డ్మింటన్ ఆసియా జూనియర్ ఛాంపియన్‌షిప్‌లో ఆమె ప్రతిభను చాటు తూ కాంస్య పథకం సాధించింది. ఈ విజయం దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. కలగొట్ల వెన్నెల ప్రదర్శనపై భారత బ్యాడ్మింటన్ ప్రధాన కోచ్ పుల్లెల గోపీచంద్ అభినందనలు తెలిపారు. ఆమె కృషి, నైపుణ్యం మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పుల్లెల గోపీచంద్ మాట్లాడు తూ, వెన్నెలలాంటి యువ క్రీడాకారులు దేశ భవిష్యత్తుకు ఆశాజనకం గా నిలు స్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ బ్యాడ్మింటన్ కార్యదర్శి చాముం డేశ్వరినాథ్, పుల్లెల గోపీచంద్ తల్లి సుబ్బరావమ్మలను వెన్నెల తండ్రి శ్రీనివాసరెడ్డిలు కలిసి అభినందనలు అందుకున్నారు. ఈ కార్య క్రమ ంలో బ్యాట్మింటన్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ కానూరి వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ స్థాయి నిర్మాణం పూర్తి



**జిల్లెడ్ చౌదరిగూడ (జనంసాక్షి):** మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇ ళ్లు నిర్మాణం స్లాబ్ స్థాయికి చేరుకుంది అని కాంగ్రెస్ పార్టీ నాయ కులు పేర్కొన్నారు ఈ విధంగా పెద్ద ఎల్కి చర్ల గ్రామంలో వనం పల్లి శ్రీనివాస్ కు మంజూరైన ఇల్లు స్లాబ్ వేసే కార్యక్రమానికి మండల అధ్యక్షుడు చలివేంద్ర పల్లి రాజు హాజరై ప్రారంభించారు. తానుమా ట్లాడుతూ ఇది మండలంలో మొదటి ఇల్లు మంజూరైన అందరూ త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమానికి మార్కెట్ డైరెక్టర్ వెంకట నరసింహ రెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్ కోమరు. లింగం, కార్యదర్శి. పాల్గొనరు.

## లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ సమస్యలపై

### ఎమ్మెల్యేకు వినతి



**రాజేంద్రనగర్, జూలై30 (జనంసాక్షి):** మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మి కూడా హౌసింగ్ బోర్డ్ కాలనీ సమస్యలపై కనీసం మాలిక వసతులు కల్పించాలని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అడికే రాజు ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ సంఘం నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. కాలనీలోని పార్కులు కమ్యూనిటీ హాల్స్ , రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండాత్వంలోనే సమస్యలన్నింటికీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. హౌసింగ్ బోర్డ్ పూర్తి బాధ్యతను జిహెచ్‌ఎంసికి ఇచ్చింది. కాబట్టి జిహెచ్‌ఎంసి అధికారులు సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని ఎమ్మెల్యేను కోరారు.

## యాచారంలో భవాని నర్సింగ్ హెూమ్ ప్రారంభం



**యాచారం, జూలై 30(జనంసాక్షి):** గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజల కు సేవాభావంతో వైద్య సేవలు అందించాలని యాచారం మాజీ వైస్‌ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆస్పత్రులు వ్యాపార దృక్పథంతో కాకుండా మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని కోరారు. బుధవారం యాచారం మండల కేంద్రంలో నూతనంగా నెలకొల్పిన భవాని నర్సింగ్ హెూమ్ ను ముఖ్య అతిథిగా హాజరై హాస్పిటల్ నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రులు వ్యా పార దృక్పథంతో కాకుండా మానవతా దృక్పథంతో వైద్య సేవలు అంది ంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు బిక్షపతి, పాల్గొన్నారు.

## గాజులరామారంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని

### ప్రారంభించిన కొలనుహనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్ జూలై 30 (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని మహదేవపురంలో తెలంగాణ రాష్ట్ర యాదవ హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షురాలు , కాంగ్రెస్ నాయకురాలు గొంగుల అంజలి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి , టీపీసీసీ ప్రధాన కార్య దర్శి సత్యం శ్రీరంగంలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కార్య కర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు ధమ్మని శ్రావణ్ కుమార్ ముదిరాజ్, ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు జెమ్స్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాలకృష్ణ, సుద్దనోళ్ల సంజీవరెడ్డి, డివి జన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, ఎండి నాయక్, శ్రీధర్ రెడ్డి, ఎండిజాకీర్, సంతోష్ ముదిరాజ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలి

• పరిగి డిఎస్పి శ్రీనివాస్




**కొడంగల్ ,జూలై 30 (జనంసాక్షి):** పోలీసు సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని పరిగి డిఎస్పి శ్రీనివాస్ అన్నారు.బుధవారం కొడంగల్ పోలీస్ స్టేషన్ ను డి.ఎస్.పి సందర్శించారు. స్టేషన్ లో రికార్డులను, పరిసరాలను పరిశీలించారు. అనంతరం సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్ఐ జీవి. సత్యనారాయణతో పెండింగ్ కేసుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో అలసత్వానికి తావివ్వకూడదని సిబ్బందికి సూచించారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో చేపట్టాల్సిన భద్రతా చర్యలపై సూచనలు చేశారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ, భద్రతకు సంబంధించి పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు చేపడుతున్న చర్యలకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమం లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా లెవెల్‌లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించిన ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు



**శామీర్ పేట్ (జనంసాక్షి):** మేడ్చల్ జిల్లా లెవెల్ అథ్లెటిక్స్ పోటీలో పాల్గొని మంచి ప్రతిభ చూపించిన కేశవరం ఉన్నత పాఠశాల విద్యార్థులను, పి ఈ టి వరలక్ష్మి నీ కేశవరం ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, ఉపాధ్యాయులు అభినందించారు.

## డబుల్ బెడ్ రూమ్‌ల పేరుతో మోసపోయిన బాధితులకు న్యాయం చేయండి

• సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్




**కుత్బుల్లాపూర్ జులై 30 (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇప్పిస్తానని చెప్పి అమాయకపు ప్రజల వద్ద డబ్బులు వసూలు చేసిన శ్రీధర్ ముదిరాజును కఠినంగా శిక్షించాలని మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి ఉమామహేష్ ఆధ్వర్యంలో సిపిఐ నాయకులతో కలిసి జీడిమెట్ల పోలీసులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఉమా మహేష్ , ఏసురత్నములు మాట్లాడుతూ ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని కొంతమంది యదేచ్ఛగా మోసాలకు పాల్పడుతున్నారని వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిరుపేద ప్రజల నుండి లక్షల రూపాయలు వసూలు చేసి వారి పుట్ట కొట్టిన నిందితుడు శ్రీధర్ ముది రాజును కచ్చితంగా శిక్షించి సొమ్మును రికవరీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కే స్వామి, ఏఐటీయూసీ అధ్యక్షులు హరినాథరావు, సిపిఐ నాయకులు మధు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్ బాబురావు సామాజిక సేవ ఆదర్శనీయం

• కొండా విజయ్ కుమార్

**శేరిలింగంపల్లి, జూలై 30 (జనంసాక్షి) :** లయన్ బాబురావు గొప్ప సేవాతత్పరుడని, ఆయన కొనసాగించే సామాజిక సేవా కార్యక్రమాలు అందరికీ అనుసరణీయమని లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హోప్ వ్యవస్థాపక అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ తెలిపారు. లయన్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబూరావు జన్మదినాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ హైదరాబాద్ హోప్ ఆధ్వర్యంలో బుధవారం లింగంపల్లి రైల్వే స్టేషన్ వద్ద అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ లయన్ ఇంటర్నేషనల్ ఘట్టమనేని బాబురావు ఉదార స్వభావుడని, సామాజిక సేవా కార్యక్రమాలలో విశేషంగా పాల్గొంటూ ఎంతోమందికి సహాయ సహకారాలు అందిస్తూ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు. అలాంటి మంచి మనసున్న మనిషి జన్మదిన వేడుకలను లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హోప్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమంలో భాగంగానే 3 వందలమంది స్థానికులకు భోజన వితరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఘట్టమనేని బాబురావు జన్మదినాన్ని పురస్కరించుకుని పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,



తమ క్లబ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, బర్క మల్లేష్ యాదవ్, సింగదాసరి రాజశేఖర్, మారం వెంకట్, శాంతి భూషణ్ రెడ్డి, విష్ణు మూర్తి, రవీందర్, డాక్టర్ శ్రీనివాస్, మారం ప్రసాద్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# పివిఆర్ డెవలపర్స్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి

- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్
- పివిఆర్ డెవలపర్స్ యాజమాన్యంపై కార్మిక శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి
- చనిపోయిన కార్మికుడి కుటుంబానికి 50 లక్షలు నష్టపరిహారం చెల్లించాలి

**శంకర్ పల్లి జూలై 30 (జనంసాక్షి):** శంకర్పల్లి పట్టణ కేంద్రంలో పివిఆర్ డెవ లపర్స్ నిర్మిస్తున్న ఐదంతస్తుల భవనంపై నుండి మంగళవారం ప్రమాదవశత్తు ఒక కార్మికుడు కింద పడి చనిపోవడం జరిగింది. సిఐటియు ఆధ్వర్యంలో ఘటన ప్రదేశం పరిశీలించి అక్కడ పనిచేస్తున్న కార్మికులతో సమావేశం ఏర్పా టు చేశారు. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకోవడం జరిగింది. ఈ సంద ర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ.. పివిఆర్ డెవలపర్స్ వారు నిర్మిస్తున్న ఐదు అంతస్తుల అపార్ట్మెంట్స్ వద్ద సూప ర్వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న నేనావాత్ సంతోష్ మంగళవారం ఉదయం 5 అంతస్థుల పైనుంచి కింద పడి చనిపోయాడు. కార్మికుడు కింద పడి చని పోవడానికి ప్రధాన కారణం పివి ఆర్ డెవలపర్స్ యాజమాన్యం ఎలాంటి సేఫ్టీ పరిక రాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదం జరిగిందని కాబట్టి వెంటనే కార్మిక శాఖ అధికారులు పివిఆర్ డెవల పర్స్ యాజమా న్యంపై కార్మిక చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చనిపోయిన కార్మి కుని కుటుంబానికి 50 లక్షలు నష్టపరిహారం చెల్లించాలి. కార్మికులకు సేఫ్టీ పరిక రాలు అయినా హెల్మెట్, సేఫ్టీ బెల్ట్, షూస్ అలాంటివి ఏవి కూడా అక్కడ కార్మికులకు లేవని సిఐటియు నాయకులతో కార్మికులు గోడు వెళ్ళబోసుకున్నారు. ఎక్కువ వలస కార్మికులు పని చేస్తున్నారని 1979 అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టం



ప్రకారం వలస కార్మికులకు రక్షణ కల్పిం చాలని, రక్షణ కల్పించే విధంగా భవిష్యత్తులో అక్క డ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పివిఆర్ కన్స్ట్రక్షన్ కంపెనీ పై కార్మిక శాఖ, ప్రభుత్వ అధికా రులు కఠిన చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశా రు లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు అంజయ్య, శ్రీనివాస్ ,నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో ఈవీ చార్జింగ్ స్టేషన్ ప్రారంభం



**చేవెళ్ల, జూలై 30 (జనంసాక్షి):** చేవెళ్ల పట్టణ కేంద్రంలో వాహనదారుల కోసం ఈవీ చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం పేర్కొన్నారు. బుధవారం భాజపా యువ నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, కొత్తకాపు రామకృష్ణారెడ్డిలు చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని కేసారం గ్రామం సమీపంలో వాహనదారుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన ఈవీ చార్జింగ్ స్టేషన్ను చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్గారి విజయలక్ష్మీరమణారెడ్డిలతో మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్గారి విజయ్ బాస్కర్ రెడ్డి, కొత్తకాపు మల్లా రెడ్డి, చేవెళ్ల బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అనంత్ రెడ్డి, చేవెళ్ల బీజేపీ మాజీ అధ్యక్షుడు దేవర పాండు రంగా రెడ్డి, బిజెపి రంగారెడ్డి జిల్లా నాయకులు వెంకట్ రెడ్డి, వెంకట్రామ్ రెడ్డి, న్యాయవాది కృష్ణగౌడ్, న్యాయవాది చేగూరి ప్రవీణ్ కుమార్ రెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రసేన రెడ్డి. బీజేపీ నాయకులు పాగా వెంకటేష్, అభిలాష్, విష్ణు, ఆనంద్, జయసింహ, శ్రీకాంత్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం : ఆఫ్జల్ ఖాన్



**శామీర్ పేట్ (జనంసాక్షి):** సీనియర్ ఉద్యమ కారులు కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు అన్న దాన కార్యక్రమం సందర్భంగా వినూత్నంగా మాస్కులను కూడా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు.. సమాజంలో అసమానతలు తొలగాలని, అందరికి సమాన హక్కులు ఉండే విధంగా కార్యచరన ఉండాలని అన్నారు. త్వరలో అఫ్జల్ ఫౌండేషన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందని,ఆ తర్వాత తన సేవా కార్యక్రమాలను మరింత విస్తరింప చేయటం జరుగుతుందని ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ తెలిపారు. సమాజంలో అందరు కలిసి మెలిసి ఉండాలని, సేవా భావంతో అందరు మెలగాలని కోరారు. బుధవారం నాటి ఈ కార్యక్రమంలో అఫ్జల్ ఖాన్‌తో పాటు నాయకులు ఉపాధ్యాయులు పి నర్సింహా రెడ్డి, మహ్మద్ నిసార్ అహ్మద్ ఖాన్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.